విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 21, జూన్ 2025

కంపే కంపు

ఇదేనా స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - రుద్రవరం : ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాలలో నీరు నిలిచి పారేందుకు వీలు లేకపోవడంతో నిలిచిన నీరు కాస్త రోజురోజుకు రంగులు మారుతూ దుర్వాసన వెదజల్లుతూ కంపు కొడుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని పడమటి వీధిలో మౌలాలి స్వామి దర్గా సమీపంలో మురికి నీరు కుంటను తలపిస్తూ దుర్వాసన వెదజల్లడమే కాక మురికి నీరుపై దోమలు చేరి వృద్ధి చెందుతున్నాయి. డొంక లోని నాలుగు రోడ్ల కూడలి వద్ద డ్రైనేజీ ఏర్పాటుకు తీసిన కాలువను పూడ్చక పోవడంతో నీరంతా అక్కడికి చేరి మురికి దిబ్బను తలపిస్తుండడంతో నిత్యం ఆ ప్రాంతం అధికారులు , గ్రామస్తులు, వాహనా దారులు తిరుగుతూ రద్దీగా ఉండే ప్రదేశం కావడంతో అక్కడి నీరంతా రంగులు మారుతూ, మురికి నీటిలో నిత్యం పందులు తిరుగుతూ ఉండడంతో కంపు కొడుతూ అక్కడికి వచ్చేసరికి ముక్కు మూసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. కొండ మాయ పల్లె గ్రామంలోని దళిత కాలనీలో ఉన్న సిసి రోడ్డుపై నీరు చేరి నీరు పారెందుకు వీలు లేకపోవడంతో మీరంతా రంగులు మారుతూ కాలనీలో వచ్చే కంపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. అధికారులు స్పందించి మురికి దిబ్బలను, మురికి కుంటలను, మురికి నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకొని ప్రజలు రోగాల బారిన పడకుండా బ్లీచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్ లను చల్లి దోమలు వృద్ధి చెందకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

యోగాంధ్రకి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈనెల 21వ తేదీన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా నిర్వహించే యోగ ఆంధ్ర కార్యక్రమాలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 4,644 ప్రదేశాలలో యోగాంధ్ర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. జిల్లాలో 20 లక్షల మంది జనాభా ఉండగా 8.5 లక్షల మంది వరకు యోగాంధ్ర యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు.యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని ప్రతిరోజు యోగాను దిన చర్యగా భావించి దైనందిన కార్యక్రమంలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. శనివారం నంద్యాల పట్టణంలోని టెక్కే మార్కెట్ యార్డులో ఉ.6:45 గం.ల నుండి 8 గంటల వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో దాదాపు 5వేల మంది పాల్గొంటున్నారని ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. మార్కెట్ యార్డులో ఐదు వేదికలతో పాటు గ్రిడ్స్, పారిశుద్ధ్యం, తాత్కాలిక టాయిలెట్స్, ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. యోగా కార్యక్రమానికి హాజరయ్యే వారికి టీషర్ట్స్, క్యాప్స్ సరఫరా చేయాలని ఈఈ, ఆర్ అండ్ బీ, జిల్లా పర్యాటక అధికారి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే సాధకులకు త్రాగునీరు, అల్పాహారం అందించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా జరిగే ప్రాంతంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు.

10గంటల పని విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: రాష్ట్ర కూటమి ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాన్ని అమలుపరుస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని 10గంటలకు మారుస్తూ అమలు చేయాలని మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని,ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. 10గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ. సిఐటియు ఆధ్వర్యంలో నూనెపల్లె నాలుగు రోడ్ల సెంటర్లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురాంమూర్తి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేస్తుందని అందులో భాగంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వము కార్మికులకు 8 గంటల పని విధానాన్ని 10గంటల పని విధానాన్ని కొనసాగించాలని చూస్తుందన్నారు. పని భారం తగ్గించాలని, గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో సమస్యలు పరిష్కరించమని అడిగితే,జీతాలు పెంచండి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అనేక సంవత్సరాల నుంచి అడుగుతున్న పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం మాత్రం 10 గంటల పని విధానాన్ని అమలు నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము కార్మిక హక్కులను కాలరాస్తున్న 10 గంటల పని విధానాన్ని ఇచ్చిన జీవోను రద్దు చేయాలని లేని పక్షంలో ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే ప్రసాద్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి మద్దులు, పట్టణ అధ్యక్షుడు కేఎండిగౌస్, కె.వెంకట లింగం, ఐఎఫ్టియు కార్యదర్శి చౌడప్ప, రాంబాబు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్

విశాలాంధ్ర - బనగానపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంని ప్రజలు ఉపయోగించుకోవాలని పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో విరివిరిగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణ విద్యుత్ ఏఈ శ్రీనివాసులు మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కార్యాలయంలో మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి పిఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ఇంటిపై సౌర శక్తి ప్యానల్ ఇంటికి అమర్చుకోవడం వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించారు. మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి పథకాలను ప్రజల అంది పుచ్చుకొని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి షబ్బీర్ పాల్గొన్నారు.

ముగిసిన భూముల కౌలు సాగు వేలం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని గ్రామ చావిడి వద్ద కొలిమిగుండ్ల లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ భూముల కౌలు సాగు వేలం పాటను దేవాదాయ శాఖ ఈవో వీరయ్య శుక్రవారం నిర్వహించారు. ఒక్క సంవత్సరం ఆలయ భూములలో పంటల సాగుకు బహిరంగ వేలం నిర్వహించగా పలువురు రైతులు పాల్గొన్నారు. స్వామివారి ఆలయ భూములు మొత్తం31 ఎకరాలు ఉండగా, సర్వే నంబర్ల విస్తీర్ణ ప్రకారం వేలం పాటను చేపట్టారు. దేవస్థానమునకు పాత బకాయిలు ఉన్నవారు, దావా వేసినవారు పాటలో పాల్గొనడానికి అనర్హులుగా నిర్ణయించారు. వేయి రూపాయలు డిపాజిట్ చెల్లించిన వారు పాటలో పాల్గొనవచ్చు అని, పాట పూర్తయిన వెంటనే పాటదారుడు మొత్తం డబ్బు చెల్లించాలని నిబంధనలు చేర్చారు. దీంతో చాలామంది రైతులు వెనుకడుగు వేశారు. మొత్తం31 ఎకరాలకు వేలం నిర్వహించగా ఆయా రైతులు రూ.63 వేలకు వేలం దక్కించుకున్నారు. గతంలో రూ.76 వేలు రాగా రూ.13 వేలు తగ్గి 63,000 మాత్రమే దేవాదాయ శాఖకు ఆదాయం వచ్చింది. వేలం పాటలో పలు షరతులు ఉండడంతో రైతులు వెనకడుగు వేశారు. ఎస్సై గోపాల్,ఏఎస్ఐ నాయక్ వేలంపాటలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. వేలం పాటలో రైతులుపేరం సత్యనారాయణ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాసులు, శరత్ చంద్రారెడ్డి, భూపాల్, వెంకటేష్, మహేష్, చంద్రశేఖర్ రెడ్డి, మధు తదితర రైతులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాల్లో ప్రజలు రక్తదానం చేసిన వారు ప్రాణదాతలతో సమానమని ముత్యాలపాడు ఎస్బీఐ మేనేజరు నాగార్జున రెడ్డి,ఎఫ్ఓ రవికాంత్‌లు తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో రూరల్ అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఎస్బీఐ జనరల్ సెక్రటరి తారకనాథ్ వర్ధంతి సందర్భంగా ముత్యాలపాడు ఎస్బీఐ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కడప జిల్లా ప్రొద్దుటూరు సురక్ష వాలంటరీ బ్లడ్ సెంటరు వారు రక్తదానాన్ని సేకరించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన దాదాపు 40మంది యువకులు రక్తదానం చేసి దాతృత్వాన్ని బాటుకున్నారు. కార్యక్రమంలో రూరల్ అపోలో వైద్యులు హరిప్రియ,సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర కార్యక్రమాలు

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని అన్ని గ్రామాలలో మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛంధ్ర, యోగాంధ్ర కార్యక్రమాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. అబ్దుల్లాపురం గ్రామానికి వెలుగు ఏపిఎం సుగుణపాల్, బోయి రేవుల గ్రామానికి వ్యవసాయ అధికారి స్వాతి, గుంతకందాల గ్రామానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ కోమలి మోత్కూరు గ్రామానికి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జైపాల్ రెడ్డి, మాధవరం గ్రామానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో నాగజ్యోతి, రేగడ గూడూరు గ్రామానికి పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, వెలుగోడు గ్రామానికి ఈవోఆర్డి గంధం మురారి వేల్పనూరు గ్రామానికి హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు నియమించారు. ఈ అధికారులు ఆ గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల యందు, ప్రభుత్వ కార్యాలయాల యందు ఈ కార్యక్రమాన్ని చేపడతారు.

ఘనంగా మహా చండీయాగం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు"శుక్రవారం 75 సంవత్సరాల కుంభాభిషేకం జరిగిన సందర్భంగా శుక్రవారం 41రోజు పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం గోపూజ, గణపతి హెూమము, మహా చండీ హెూమం, రుద్రయాగము అమ్మవారికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పెండేకంటి. సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ కర్నాటి అభిలాష్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్లో ఆర్ఓ వాటర్ ప్లాంట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 7 లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నిత్యం కలెక్టరేట్‌కు వచ్చే అర్జీదారులు, సందర్శకులు, అధికారుల, సిబ్బంది తదితర దాహార్తి అవసరాలను తీర్చేందుకు ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిషత్ రూ.7 లక్షలు విడుదల చేసిందన్నారు. గంటకు 500 లీటర్ల సరఫరా అయ్యే మినరల్ వాటర్ తో పాటు బోర్ వెల్, పంప్ సెట్టు, షెడ్ తదితర మౌలిక సదుపాయాలతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.

యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో ఉన్న యువత ఉద్యోగాల కోసం, నిరుద్యోగ భృతి కోసం పోరాటాలు నిర్వహించాలని నంద్యాల పట్టణంలోని వివిధ కోచింగ్ సెంటర్లలో సంతకాల సేకరణ చేసి, కరపత్రాలు పంచడం జరిగిందని ఎఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు తెలిపారు. నిరుద్యోగ భృతి ఇస్తానని యువతను మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో వివిధ కోచింగ్ సెంటర్లలో కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క నంద్యాల జిల్లా వ్యాప్తంగా లక్ష్యలాది మంది నిరుద్యోగులు ఉన్నారంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్య ఏరకంగా ఉందో ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు. మన రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు నెలకి రూ.3వేలు చొప్పన నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువతకి ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తీరా అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన 'స్కిల్ సెన్సెక్స్ సర్వే' ప్రకారం 26 జిల్లాల్లో 2.67 కోట్ల మంది దగ్గర వివరాలను సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందన్నారు. నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో నైపుణ్యం కలిగించేలా శిక్షణ ఇచ్చి 20లక్షల ఉద్యోగాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రకటనలే తప్ప సంవత్సర కాలంలో నిరుద్యోగ యువతకు ఒరిగిందేమి లేదన్నారు. ఎఐవైఎఫ్ నాయకులు రవి,విష్ణు,ఉదయ్‌లు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు పాటించండి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: రహదారి నియమాలి నిబంధనలను ప్రతి ఒక్క వాహనదారుడు పాటించాలని సీఐ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మహేష్, సిపిఐ మండల అధ్యక్షులు సూర్యనారాయణ, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు చంటి, కార్యదర్శి కంబగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐటీయుసి ఆటో స్టిక్కర్ల పంపిణీ కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ఇతర అనుమతి పత్రాలు కలిగి ఉండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ చేయడం చాలా ప్రమాదకరమని, ప్రయాణికుల పట్ల మర్యాదకరంగా వ్యవహరించాలని తొందరపాటు చర్యలు వద్దని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్ల అందరికీ ఏఐటియుసి స్టిక్కలను అందించారు. ఆటో డ్రైవర్లు లక్ష్మీనారాయణ, సుదర్శన్, గుర్రప్ప,కిషోర్, దేవ,రామయ్య, హసన్ భాష, తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం..

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రెగ్యులర్ ఉయ్యాలవాడలో విద్యనభ్యసిస్తున్న గౌతమ్, సాత్విక్‌లకు సంబంధించిన తల్లికి వందనం డబ్బులు సాత్విక్ తల్లి కుమారి ఖాతాలో జమ అయ్యాయి. గౌతమ్ తల్లి పావనికి ప్రధానోపాధ్యాయుడు పోచా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.13వేలు సాత్విక్ తల్లిదండ్రులైన కుమారి రాజులు అందజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఆదామ్, మహబూబ్ బాషా, రాజులు అభినందించారు.

గొంతువాపు నివారణకు టీకా తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : పాడి పశువులను నమ్ముకుని జీవిస్తున్న రైతులు గొంతువాపు నివారణకు తప్పనిసరిగా టీకాలను వేయించుకోవాలని పశు వైద్యాధికారి మనోరంజన్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామంలో పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ ఆదేశాల మేరకు సిబ్బంది గొంతువాపు నివారణకు టీకాలను వేయడం జరిగిందని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మూగజీవాలకు గొంతువాపు సోకుతుందని ఈ వ్యాధి ప్రాణాంతకమైనదని తెలిపారు. గొంతువాపు శోకక ముందే ప్రతి రైతు మూగజీవాలకు తప్పనిసరిగా టీకాను వేయించుకోవాలని అన్నారు. ఏహెచ్ఏలు కొండయ్య, సురేష్, గోపాల మిత్రలు రాజా, సంజనలు పాల్గొన్నారు.

మహిళపై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

విశాలాంధ్ర - రుద్రవరం : మహిళపై దాడి చేసిన సంఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ భూపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మందలూరు గ్రామానికి చెందిన కళావతమ్మ అనే మహిళ తన పొలానికి వెళ్లేందుకు అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి, ఓత్ రెడ్డిల పొలం మీదుగా వెళుతుండగా వీరు నీకు వెళ్లేందుకు ఇక్కడ దారి లేదు తిరిగి వెనక్కి వెళ్ళు అని చెప్పగా ఇందుకు పూర్వం నుండి మా పొలానికి ఈ రస్తా నుంచే వెళుతున్నామని చెప్పి ఆమె వెళుతుండగా ఎంత చెప్పినా వినవా అంటూ ఆమెపై దాడి చేశారని తెలిపారు. కళావతమ్మ ఇచ్చిటన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు మోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మందుతో విందులు

- తప్ప తాగిన ఉపాధి ఉద్యోగులు
- ఫీల్డ్ అసిస్టెంట్ విందులో నిర్వాకం
- వెల్లువెత్తుతున్న విమర్శలు
- సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న వీడియో..

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో (ఎంజిఎన్ఆర్ ఇజిఎస్) పనిచేసే ఉద్యోగులు. ఉపాధి కావాలి అని అడిగిన వారికి పని కల్పించే బాధ్యత గల ఉద్యోగులు డ్యూటీ టైంలో మందు వేస్తూ చిందులు వేస్తున్నారు. విందు పేరుతో తప్పతాగి తమను అడ్డుకునే వారు లేరని విధంగా వ్యవహరిస్తుండంతో మండల ప్రజలు ఆశ్చర్య పోతున్నారు. ఈనెల 19వ తేదిన ఓ గ్రామ పరిధిలోని మామిడి తోటలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ ఇచ్చిన విందుకు ఉపాధి కార్యాలయంలో విధులు నిర్వహించే ఈసీ,టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు డ్యూటీ టైంలో మద్యం సేవించి చిందులు వేశారు. వారు మద్యం జీవిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వీడియో హల్చల్ చేస్తున్నది. అందులో ఉపాధిపై వారు మాట్లాడిన మాటలు కూడా ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. యంత్రాలతో పనులు చేసి ఉపాధి కూలీలతో పని చేయించినట్లు హాజరేసిన తమను పట్టుకుండే వారే లేరని, ఏదైనా విచారణకు వచ్చిన ఈ అధికారి వస్తాడని మనం భయపడాల్సిన అవసరం లేదని కొందరు తుండగా, మరికొందరు మీది పెద్ద జిపి అని ఎన్ని ఎన్ని హాజరులు వేసిన ఎవరు పట్టుకోలేరని మాట్లాడుకోవడం కనిపిస్తున్నది. ఒకవేళ ఏదైనా అనుకోని ఘటన జరిగితే ఈ సారే విచారణకు వస్తాడని,విచారణ కొనసాగిస్తున్నామని చెపుతాడు ఆపై ఆ విచారణ ఎప్పటికీ ముగింపు ఉండదని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని వారిలో వారు చర్చించుకున్నట్లు వీడియోలో కనిపిస్తున్నది. ఎక్కడైనా బలవంతుడిదే రాజ్యం అవుతుందని ఎవరికి క్షమాపణలు చెప్పాల్సిన అవసరం ఉండదని వారిలో వారు మాట్లాడుకోవడం గమనార్హం. ఈ వీడియో ఆడియో సోషల్ మీడియాలో హల్చల్ చేయడంతో మందు పార్టీలో పాల్గొన్న వారిని అదేరోజు సీఐ పోలీస్ స్టేషన్ కు పిలిపించి మందలించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఉపాధి కార్యాలయంలో ఉండాల్సిన ఉపాధి ఉద్యోగులు మందు పార్టీకి హాజరై తప్ప తాగి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై మండలంలో కాక రేపుతున్న సంబంధిత అధికారులు మౌనం దాల్చుతున్నారు.

మా దృష్టికి రాలేదు : డ్యూటీ టైంలో ఉపాధి ఉద్యోగులు విందు పార్టీలో పాల్గొని మద్యం సేవించినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వీడియో తమ దృష్టికి రాలేదని ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి తెలిపారు. డ్యూటీ టైంలో మద్యం సేవించినట్లు చూపే వీడియో తమ దృష్టికి వస్తే ఖచ్చితంగా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. యోగ కార్యక్రమంలో బిజీగా ఉండడంతో తమ దృష్టికి ఈ విషయం రాలేదని,వస్తే పాల్గొన్న వారికి మెమోలు ఇచ్చి వివరణ అడిగి చర్యలు చేపడతామని తెలిపారు.

సొంత భవనం నిర్మించాలి

విశాలాంధ్ర- జూపాడుబంగ్లా : మండలంలో రైతులు అత్యధికంగా వ్యవసాయంను నమ్ముకుని జీవిస్తున్నారని వారికి అందుబాటులో మండల వ్యవసాయ కార్యాలయంనకు సొంత భవనం లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాడుబడ్డ భవనంలో ఉండటం వల్ల అధికారులు ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నారని తక్షణమే మండల వ్యవసాయ కార్యాలయానికి నూతన భవనం నిర్మించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, మాగబుల్ బాషాలు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ జూపాడుబంగ్లా మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడం ఎన్ ఎస్‌సి క్వార్టర్స్ లో ఆఫీస్ తీసుకోని అధికారులు ఉంటున్నారని దీనివల్ల రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. 1600 ఎకరాల ఫారం భూములతో పాటు వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు వ్యవసాయ పంట పొలాలు ఉన్న మండలంలో వ్యవసాయ కార్యాలయం లేకపోవడం చాలా బాధాకరమని తక్షణమే స్పందించి మీరైనా వ్యవసాయ కార్యాలయానికి సొంత భవనం నిర్మించి ఆదుకోవాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ను కోరారు. వ్యవసాయ కార్యాలయం నిర్మించ లేని పక్షంలో పోరాటం కొనసాగిస్తామని వారు అన్నారు.

ప్రజలకు సేవ చేయడంలో రెవెన్యూ శాఖ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రజలకు సేవ చేయడంలో రెవెన్యూ శాఖ ముందంజలో ఉంటుందని తాహసిల్దార్ జ్యోతి రత్నకుమారి అన్నారు. పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ డే సందర్భంగా తాహసిల్దార్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు నబి ఖాన్, రామ్మోహన్ రెడ్డిలను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో రెవెన్యూ శాఖ ఎంతో కీలకమైందన్నారు. భూ రికార్డుల నిర్వహణ, పన్నులవసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు మరిన్ని మంచి సేవలు అందించేలా చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలని సూచించారు. టిడిపి మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రెవెన్యూ శాఖ అత్యంత కీలకమని పేర్కొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ రాజీవ్ రెడ్డి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నర్సిరెడ్డి, గూబగుండం సర్పంచ్ ఉపేంద్ర , వీఆర్వోలు అంజి, సి.ఓబులేసు, నరసయ్య, జయన్న, కే. ఓబులేసు, పరమేశ్వర్ రెడ్డి , రాధమ్మతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిద్దేశ్వరం చెంచులను ఐటిడీఏలో చేర్పించండి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : సిద్దేశ్వరం చెంచులను ఐటీడీఏలో చేర్పించాలని డిస్టిక్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్యను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ముందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి వినతి పత్రం అందించారు. అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి వారిని ఐటీడీఏలో చేర్పించి వారిని ఆదుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

రైతన్నలకు సంపూర్ణ అవగాహన

విశాలాంధ్ర - శిరివెళ్ల : వ్యవసాయ భూములు గల ప్రతి రైతన్నకు రెవెన్యూ రికార్డుల పట్ల సంపూర్ణ అవగాహన ఉండాలని తాసిల్దార్ విజయ శ్రీ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో రెవెన్యూ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ శ్రీ మాట్లాడుతూ రైతన్నలకు ఓల్డ్ ఆర్ ఓ ఆర్ మదర్ రికార్డు లాంటిదని అడంగల్ వన్ బి ఓల్డ్, కొత్త రెవెన్యూ రికార్డుల పట్ల ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని ఆన్లైన్లో తమ పేర్లు ఉన్నాయో లేదో ఏడాదికి ఒక్కసారైనా తెలుసుకోవాలని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ మండల సర్వేయర్ చిన్న మల్లయ్య వీఆర్వోలు ప్రసంగించారు. మాజీ జడ్పిటిసి యామా గుర్రప్ప మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రెవెన్యూ అధికారులు సర్వేయర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

జాయింట్ ఎల్‌పీఎం విభజన కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : మండల పరిధిలోని భూములు రిసర్వేసర్వే జరిగిన గ్రామాలలో కొందరి రైతుల భూములు సర్వేలో నమోదైన జాయింట్ ఎల్‌పిఎం అయినందు వలన అలాంటి రైతులకు ప్రభుత్వ పథకాలు అందకుంటే వారు జాయింట్ ఎల్పీఎం విభజన కొరకు ఆయా గ్రామాల సచివాలయం లోని వీఆర్వోలకు గాని, గ్రామ సర్వేయర్ కుగానీ,మండల సర్వేయర్ కు గానీ,డిప్యూటీ తాహసిల్దార్ కానీ,తాహసిల్దార్ కు గాని దరఖాస్తు చేసుకున్న యెడల జాయింట్ ఎల్పీఎం సమస్యను పరిష్కరించడం జరుగుతుందని అలా జరిగిన రైతుల భూములకు ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని జాయింట్ ఎల్‌పిఎం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

యోగాంధ్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: యోగాంధ్ర కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని నంద్యాల ఎంపీడీవో సుగుణ శ్రీ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల మండలంలోని ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది సచివాలయ సిబ్బంది, యోగాంధ్ర వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు పాల్గొనాలని ఆమె తెలిపారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని తప్పనిసరిగా గ్రామాలలో సచివాలయాల దగ్గర యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలన్నారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమం ఉదయం 7గంటల నుంచి ఎనిమిది గంటల వరకు నిర్వహించాలని ప్రభుత్వం ఏర్పాటుచేసిన యోగేంద్ర వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న సిటిజన్ వ్యక్తుల ఫోటోలను పేర్లను వెబ్ సైట్ నందు నమోదు చేసి పై అధికారులకు సమాచారం తెలియజేయాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగజ్యోతి పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, శనివారం 21, జూన్ 2025

ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ

విశాలాంధ్ర-కర్నూలు: నగరంలో కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని శ్రీరామ చంద్రనగర్ శాఖ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రైనారు. సీనియర్ నాయకులు గిడ్డయ్య ఆచారి జెండా ఆవిష్క రించారు. గుత్తి పెట్రోల్ బంక్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ బహిరంగ సభ జరిగింది. నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. జగన్నాథం మాట్లాడుతూ నగరానికి తాగునీటి సమస్య రాకుండా ఉండా లంటే మరో సమ్మర్ స్టోరేస్ ట్యాంక్ నిర్మించాల న్నారు. హంద్రీ నదికి ప్రహరీ గోడ నిర్మించాలన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : శ్రీ రామచంద్ర శాఖ నూతన కార్యదర్శిగా మాధవి, సహాయ కార్యదర్శిగా నూర్జహాన్, సం కుల మధు, సభ్యులుగా చాకలి లక్ష్మమ్మ, మోహన్ వెంక టేశ్వర్లు, లక్ష్మీనారాయణమ్మ, సలాం, ఆదినారాయణ, ముజ ఫర్ నగర్ శాఖ కార్యదర్శిగా రబియా, సహాయ కార్యద ర్శులుగా మల్లికార్జున, జానకమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సీపీఐ నగర సహాయ కార్యదర్శి చింతల మహేష్, నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, రామాంజ నేయులు, ప్రసాదు, సూరి, మదర్ వలి, గౌడ్, చిట్టెమ్మ, అరుణ, బాబయ్య, రాముదు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: రెవెన్యూ ఉద్యోగులు సేవా భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో రెవెన్యూ డే సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సర్వీస్ అనగానే గర్వించదగిన అనుభూతి వస్తుందన్నారు. రెవెన్యూ శాఖలో ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగి అయినా ఈ శాఖలో పని చేస్తున్నందుకు గర్వపడతారన్నారు. రెవెన్యూ శాఖ అన్ని శాఖలకు తల్లి లాంటిదన్నారు. రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన తర్వాతే మిగిలిన శాఖలు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సేవలం దించడంలో రెవెన్యూ శాఖ ది కీలకమైన పాత్రని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ డాక్టర్ నవ్య, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, శశిదేవి, క్రిస్టఫర్, జయన్న, విజయుడు, హుస్సేన్, రమణ, ఆదినారాయణ, రామన్న, ఎల్ల రాముడు తదితరులను రెవెన్యూ సంఘం తరపున కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. అంతకముందు కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ భవనంలో రెవెన్యూ డే సంద ర్భంగా రెవిన్యూ ఉద్యోగుల రక్తదాన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లను అందచేశారు. సమావేశంలో హౌసింగ్ పీడీ చిరం జీవి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, అజయ్ కుమార్, కొండయ్య, నాగ ప్రసన్న, సునీతా బాయ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివ రాముడు, కల్లూరు తహసిల్దార్ ఆంజనే యులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నేడు జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుండి ఈ రోజు వరకు యోగాంధ్ర పేరుతో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పలు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 5264 చోట్ల అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిం చనున్నామని కలెక్టర్ తెలిపారు. శనివారం ఉదయం 7 గంటల నుండి యోగా ప్రదర్శ నలను నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలో దాదాపు 12 లక్షల మంది పౌరులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. జిల్లా స్థాయిలో కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియంలో 5 వేల మందితో యోగా దినోత్సవం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులందరూ నేటి యోగా దినోత్సవంలో పాల్గొని, విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

యోగ సాధనతో శారీరక, మానసిక వికాసం

విశాలాంధ్ర - బళ్లారి చౌరస్తా : యోగ సాధనతో శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక వికాసం సహజంగా జరిగిపోతుందని ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.ఉమాపతి అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నద్ధంలో భాగంగా శుక్రవారం స్థానిక విద్యుత్ శాఖ భవన్ ఆవరణలో ప్రముఖ యోగా గురువు పెరుమాళ్ళ సత్తయ్య విద్యుత్ ఉద్యోగులతో యోగ అభ్యసనం చేయించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజ నీర్ ఎం. ఉమాపతి మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శరీరం, మనసు, ఆత్మకు గొప్ప ప్రయోజనాలు చేకూ ర్చుతుందన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.ఓబులేసు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - హొళగుంద: విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ఎండిహళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని సరఫరా చేసి డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. కుటుంబంలో చదివిన వారందరికీ తల్లికి వందనం డబ్బులను విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ఉన్నతవిద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారని అన్నారు కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ చైర్మన్ సునీతమ్మ, టీడీపీ నాయకులు కురవ నాగరాజు, హెచ్ దానప్ప, హెడ్మాస్టర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-సి.బెళగల్: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు తీసుకున్న తహసీల్దార్ వెంకటలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశాడు. శుక్రవారం మండల పరిధిలోని బూరాన్ దొడ్డి గ్రామా నికి చెందిన టీడీపీ నాయకుడు డిష్ వెంకటేష్ తహసీల్దార్‌గా బాధ్యత స్వీకరించిన వెంకటలక్ష్మికి తహసిల్దార్ కార్యాలయంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎనిమిదో మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పెద్ద కడ బూరు : మండలంలో ఈనెల 26న సీపీఐ ఆధ్వర్యంలో జరిగే పార్టీ 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి కుమ్మరి చంద్ర పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక సీపీఐ కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి చంద్రమ్మ భవనం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి మునెప్ప, జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, అంజి, లక్ష్మన్న, మునిస్వామి, హనుమంతు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఎద్దహోతూరులో సీపీఐ శాఖా సభ

విశాలాంధ్ర-ఆలూరు : పెద్దహోతూర్ గ్రామం లో సీపీఐ శాఖ మహ సభ నిర్వహించారు. బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ ముందుగా పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదల కోసం సీపీఐ వంద ఏళ్ల పోరాటంలో నిరంతరం కార్మికుల కోసం కర్షకుల కోసం పోరాటాల నిర్వహించిందన్నారు. ఈ కార్య క్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి వి.రంగన్న, పెద్దహోతూరు గ్రామ శాఖ కార్యదర్శి రాముడు, సహాయ కార్యదర్శి వన్నూరు వలి, ఆలూరు సిద్దేశ్వర శాఖ కార్యదర్శి సిద్దలింగ, సీపీఐ పెద్దహోతూరు సీనియర్ నాయకులు నాగరాజు, ఎస్ఎస్ బాష, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: క్రీడలను అభ్యసించే వారు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని డాక్టర్ కేజీ గోవిందరెడ్డి అన్నారు. జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ సందర్భంగా శుక్రవారం స్టేడియంలో జరిగిన అంతర్ పాఠశాలల తైక్వాండో సాఫ్ట్ బాల్ చెస్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనడం ద్వారా వారిలో దాగివున్న ప్రతిభ ఆధారంగా ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొన్నందుకు వీలుంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, నిర్వహణ కార్యదర్శి సునీల్ కుమార్, హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి రుద్రా రెడ్డి, ఈశ్వర్ నాయుడు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వీడి, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలు పులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి అర్జీలు పంపించే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీని వాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు కూటమి నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉద్యోగాలు కల్పిస్తాం అలా కల్పించలేని పక్షంలో నిరుద్యోగ భృతి ప్రతినెలా ఇచ్చే విధంగా ప్రణాళికల సిద్ధం చేశామని చెప్పి తీరా అధికారం చేపట్టి సంవత్సరం దాటిన ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఎలాంటి ఉద్యో గాలు కల్పించలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం యువత పట్ల నిర్లక్ష్యం విడనాడి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల ఒక సంవత్సరంలో కనీసం నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని అలా చేయకుండా మాటలతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల అర్జీలను సమీకరించి ముఖ్యమంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కి పంపించాలని రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగానే జిల్లావ్యాప్తంగా నిరుద్యోగుల నుండి అర్జీలు స్వీకరించడం జరుగు తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు శ్రీకాంత్, చంటి, అఖిలు, రవి, హుస్సేన్, నాగేశ్వరరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబీర్ బాష, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, టి.రామాంజనేయులు, ఏపీ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతీలు పాల్గొని మద్దతు తెలిపారు.

నూతనంగా సీపీఐ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర ఆదోని రూరల్: మండలంలోని మధిర గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సిపిఐ జెండా కట్టకు ఎర్రజెండా రెపరెపలాడింది.సిపిఐ పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీపీఐ గ్రామ శాఖ మహాసభలో ఘనంగా నిర్వహించు కున్నారు. ముందుగా సిపిఐ జెండా పతాకాన్ని గ్రామ సీనియర్ నాయకులు వడ్డే సోమన్న చేతుల మీదుగా ఆవిష్కరణ చేపట్టారు. సీపీఐ గ్రామ శాఖ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు, సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు పాల్గొని ప్రసంగించారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసి దేశంలోని కార్మిక కర్షక కష్టజీవుల సమస్యలపై నిత్యం పోరాటాలు చేస్తుంది అన్నారు. పాలకులు ఎన్నికలకు ముందు అనేక రకాలైన సంక్షేమాన్ని అభివృద్ధిని అమలు చేస్తామని నమ్మబలికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నట్టేట ముంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 11 సంవత్స రాలుగా కాలయాపన చేస్తూ వస్తున్నదని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించడంలో విఫలమవు తున్నారని ఘాటుగా విమర్శించారు. అనంతరం నూతన కమిటీని పార్టీ శాఖ కార్యదర్శిగా అస్లాం బాషను, సహాయ కార్యదర్శిగా వడ్డే సోమన్నతొ పాటు మరో తొమ్మిది మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధిర ఎల్లప్ప, గ్రామ శాఖ కార్యదర్శి అస్లాం బాష, మెహబూబ్ బాష, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గపు ప్రధాన కార్యదర్శి కొత్తూరు గంగన్న, మునిస్వామి పాల్గొన్నారు.

పరిపాలనకు పునాది.. ప్రజల సంక్షేమానికి వారధి

విశాలాంధ్ర -చిప్పగిరి: ప్రజా పరిపాలనకు పునాది సంక్షేమానికి వారధిగా నిలబడేదే రెవెన్యూ శాఖ అని మండల ఎంపీటీసీ సభ్యురాలు యల్లంకి రజిని అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు ఇంచార్జ్ తహసీల్దార్ ఇజాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిప్పగిరి ఎంపీటీసీ సభ్యురాలు యల్లంకి రజిని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వరదరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా జూన్ 20న రెవెన్యూ దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుంద న్నారు. కార్యక్రమములో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజ నేయులు, జూనియర్ అసిస్టెంట్ వీరేష్, రెవెన్యూ కార్యదర్శిలు గోవిందప్ప, ఆంజ నేయులు, పెద్దన్న, వన్నూర్, చందు నాయక్, సుభద్ర, జనసేన మండల కన్వీనర్ చిరంజీవి, టీడీపీ యువ నాయకులు అమరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి. ప్రభుత్వం బడుల్లో పిల్లలను చేర్పించి బడులను బలోపేతం చేయాలని బి.బొంతిరాళ్ల సర్పంచ్ జె.రవి మోహన్ అన్నారు. శుక్రవారం బి.బొంతిరాళ్ల గ్రామంలో ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యా యుడు మన్సూర్ అధ్యక్షతన విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠ్యపుస్తకాల కిట్లును అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం బడుల్లో నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నరన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు, మధ్యాహ్నాం భోజనం అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు కాకుండా సొంత గ్రామంలోనే చేర్పించాలన్నారు. ప్రధానోపాధ్యా యుడు మన్సూర్ మాట్లాడుతూ గతంలో కేవలం ఇద్దరు ఉన్నారు మరో ఇద్దరు ఉపాధ్యాయులను పాఠశాలకు టీచర్లు నియమించారన్నారు. ఉపాధ్యాయుడు రాము, విద్యాకమిటీ చైర్మన్ మాదన్న,టీడీపీ నాయకుడు మాబాషా పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై గళ మెత్తిన ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - ఆదోని : దళితులను చిన్న చూపు చూస్తున్న ఆధుని ఎమ్మెల్యే పార్థ సారధి ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీ నామా చేయాలని, టీడీపీ నాయకురాలు కృష్ణమపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వ హించారు. మున్సిపల్ మైదానం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. డీహెచ్‌పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి వీరేష్, మాజీ రాష్ట్ర కార్యదర్శి అజయ్ బాబు, జై భీమ్ గౌరవాధ్యక్షుడు ఆరెకల్ దేవదాస్, మోపిరి సూర్య, ఏసేపు, అశోక్, డీహెచ్‌పీఎస్ నాయకులు విజయ్, సుదర్శన్ మాట్లా డారు. మండల పరిధిలోని ధనాపురం గ్రామంలోనీ కార్యక్రమంలో దళిత సర్పంచును కించపరిచే విధంగా మాట్లాడి దళితుల ఆత్మ గౌవరావాన్ని దెబ్బతీసిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. వైసీపీ కౌన్సిలర్లు అశోక్, చలపతి, ఫయాజ్ అహ్మద్, ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు గడ్డివాములు దగ్ధం

విశాలాంధ్ర - సి.బెళగల్: నాలుగు గడ్డివాములు దగ్ధమై సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిన సంఘ టన మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ముడుమాల గ్రామంలో నాలుగు గడ్డి వాములకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. గ్రామా నికి చెందిన రైతులు పెద్ద సుంకన్న, నడిపి సుంకన్న అనే రైతులు పశువుల పోషణ నిమిత్తం చెరో రెండు గడ్డి వాములు సిద్ధం చేసుకొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వేళ ప్రమా దవశాత్తు మంటలు వ్యాపించి, నాలుగు గడ్డివాములు కాలి, బూడిద య్యాయి. దీంతో ఆ రైతులకు రూ.3 లక్షలు నష్టం వాటిల్లింది.

అర్ధనగ్న ప్రదర్శనతో కార్మికుల నిరసన

విశాలాంధ్ర- ఆదోని క్రైం: మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం లో పని చేస్తున్న కార్మి కులు తమ న్యాయ మైన డిమాండ్లు పరి ష్కరించాలని 17 రోజులుగా సమ్మె చేస్తున్నారు. శుక్రవారం రిలే నిరాహార దీక్షలో భాగంగా ప్రదర్శనతో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు సోమన్న, పీరా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. చాలీ, చాలని వేతనాలతో కుటుంబ పోషణ భారంగా మారిందని గత 25 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికు లందరికి ప్రభుత్వ ఉద్యోగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కైలాష్, మారి, చందు, రామంజి, పాండు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర - నందవరం: మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని తహసీల్దార్ కె.శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మొదటగా రెవెన్యూ శాఖ 1772లో వారెన్ హెస్టింగ్స్ స్థాపించారని, రెవెన్యూ శాఖ అనేది ప్రభుత్వంలోనే అత్యంత పాత మరియు ముఖ్యమైన శాఖలలో ఒకటని, ఇది భూ ఆదాయం వసూలు, భూ నమోదు మరియు భూ సంస్కరణల నిర్వహణ వంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తుందన్నారు. ఇది పాలన, అభివృద్ధి, ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, ఎన్నికల నిర్వహణ, పౌర సేవలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని, ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజురోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయన్నారు. సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూ శాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీలు శశిధర్ రావు, మహేష్, మండల సర్వేయర్ అక్బర్ బాషా, గ్రామ రెవెన్యూ సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పని గంటలు పెంచాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పని గంటలు పెంచి కార్మికుల కడుపు కొట్టి కార్పొరేట్లకు ఊడిగం చేసే నిర్ణయా లను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, సీఐటీయూ నగర కార్యదర్శి విజయ్ అధ్య క్షతన ధర్నా చేయడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజిబాబు హాజరై ప్రసంగిస్తూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలు తీసుకొని వచ్చి కార్మిక హక్కులను కాలు రాసింద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకే ఈ లేబర్ కోడులను అమలు చేసేందుకే టీడీపీ తన క్యాబినెట్ సమావేశంలో 8 గంటల పని విధానాన్ని 10 గంటలు 12 గంటలుగా మార్చి కార్మికుల కడుపు కొట్టేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. తక్షణమే పెంచిన పని గంటలను ఉపసం హరించుకొని, కార్మికుల రక్తతర్పణతో, త్యాగాలతో వచ్చినటువంటి 8 గంటల పని విధానాన్ని కొనసాగించా లని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న లేబర్ కోడులను దేశంలోని కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అమలు చేయమని తేల్చి చెబితే చంద్రబాబు నాయుడు మాత్రం లేబర్ కోడలను అమలు చేసేందుకు దొడ్డి దారిలో నిర్ణ యాలు చేస్తున్నాడని వారు విమర్శించారు. ఈ కార్య క్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బతకన్న, ప్రభు దాసు, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సురేష్ నాయక్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర్ ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, నల్లన్న, నాగ రాజు, రాము, జయరాంరెడ్డి, పురుషోత్తం, మాణిక్య, షాలు, సీఐటీయూ నగర నాయకులు సాయిబాబా, గోపాల్, కృష్ణ, కుమార్, సవరప్ప తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -ఆలూరు: కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కార్మికుల పని గంటల పెంపు నిర్ణయాన్ని తక్షణ మే ఉపసంహరించు కోవా లని ఏఐటీయూసీ తాలూ క కార్యదర్శి రంగన్న, సీఐటీయూ జిల్లా నాయకులు నారాయణస్వామి డిమాండ్ చేశారు. శు క్రవారం ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం నందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్దిలింగ, రాముడు, వన్నూరు వలి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కార్మికుల పనిగంటలను తగ్గించాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ నియో జకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, నాయకులు సుంకన్న, నాగన్న, హుసేని, చంద్ర, విజయ్, పరశురాముడు, మనోహర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: కూటమి ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కార్మి కుల పని గంటల పెంపు నిర్ణ యాన్ని తక్షణమే ఉపసంహ రించుకోవాలని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నర్సింహారెడ్డి, విజేంద్ర డిమాం డ్ చేశారు. శుక్రవారం రోజున ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సంఘం నాయకులు కృష్ణవేణి, వెంకటలక్ష్మి, శిరోమణి, మల్లికార్జున గౌడ్, ఎల్లప్ప, శివ, సుంకన్న, ఖాజా, నరసింహులు, నాగరాజు, వీరాంజనేయులు గౌడ్, రాజు, అబ్దుల్ ఖాదర్, సమీర్, పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి: తల్లికి వందనం పథకాన్ని అంగన్ వాడీలకు వర్తింపజేయాలని ఏఐ టీయూసీ తాలూకా అధ్యక్షులు కృష్ణమూర్తి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసి యేషన్ మండల అధ్యక్ష కార్య దర్శి ప్రమీలమ్మ, నాగమణిలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు హనుమంతు, సీపీఐ సీనియర్ నాయకులు ఉరుకుందప్ప రాజమ్మ, శారద, ప్రశాంతి పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోడుమూరు: కూటమి ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో కార్మికుల యొక్క 8గంటల పని విధానాన్ని, 12 గంటలకు మార్చాలనే నిర్ణయం చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఏఐటీయూసీ, సీఐ టీయూ ఆధ్వర్యంలో కోడు మూరు పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి బి.రాజు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధవస్వామి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషుకుమార్ యాదవ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గఫూర్మియా, సీఐటీయూ మండల కార్యదర్శి వీరన్నలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యురాలు సులోచనమ్మ, రజక సంఘం నాయకులు చాకలి హనుమంతు, ఈశ్వరాచారి, సీఐటీయూ చేనేత కార్మిక సంఘం నాయకులు శేఖర్, గిడ్డయ్య, అంగన్వాడి, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు సుబేదా, శ్రీదేవి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దిలేటి, హమాలీ కార్మికులు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 21, జూన్ 2025

ఎస్బీఐ స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్,అమరావతి సర్కిల్ యూనియన్ పిలుపు మేరకు కామ్రేడ్ తారకనాథ్ వర్ధంతి, స్టేట్ బ్యాంకు 70 ఏళ్ల వేడుక సందర్భంగా స్థానిక నంద్యాల శ్రీనివాస సెంటర్లోని స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఆవరణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల రీజియన్ రీజినల్ సెక్రటరీ కామ్రేడ్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కామ్రేడ్ కిరణ్ లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, హెచ్ఆర్ మేనేజర్ కేశవ గౌడ్, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రాఘవ యాదవ్, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో రెడ్ క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, కోశాధికారి నాగేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సహదేవుడు, రెడ్క్రాస్ కర్నూల్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, రెడ్ క్రాస్ నంద్యాల, కర్నూలు సిబ్బంది పాల్గొనగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు అధికారులు కస్టమర్లు దాదాపు 71 మందికి పైగా రక్తదానం చేయగా, ఇందులో 18 రక్తం యూనిట్లు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి పంపిణీ చేయడం జరిగింది. రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ స్టేట్ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషదగ్గ విషయమని, రక్తదానం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయ సూర్య మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించందుకే ఈ పరిష్కార వేదిక నిరువహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరి రూ.15 వేల వారి తల్లుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నడూ లేని విధంగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన సన్నబియ్యంతో విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన తెలిపారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వం లో రాష్ట్రం అంతా నాశనం చేశారని ఆయన తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు శవ రాజకీయ చేస్తున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్యలు లేకుండా పరిష్కారం చేశామని ఆయన అన్నారు. 2019 నుంచి పెండింగ్లో ఉన్న వీడో పెన్షన్లు మొత్తం పరిష్కరించి వాటిని అందించామని అని తెలిపారు. త్వరలో వివిధ గ్రామాలలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, తర్తురూ రంగనాథ స్వామి దేవాలయ చైర్మన్ మండడి నారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్చార్జి గిరీశ్వర్ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు మండడి దొరబాబు రెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మండడి వెంకట రమణారెడ్డి, జంగాల పెద్దన్న, బాల మద్దిలేటి, గ్రామ సర్పంచ్ బాలయ్య, సుధాకర్, అగ్రిక ల్చర్ ఏవో కృష్ణారెడ్డి, ఏపీఓ రేష్మ, ఏపీఎం అంబమ్మ, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో యోగా భాగం కావాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ అన్నారు. శుక్రవారం స్థానిక డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగాంధ్రా కార్యక్రమంపై విద్యార్థులచే యోగాపై అవగాహణ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని రిజిస్ట్రార్ జెండా ఊపి ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణం నుండి ప్రారంభం అయిన ర్యాలీ ప్రజలకు యోగాపై గుత్తి పెట్రోల్ బంక్ మీదుగా శరీన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సాగింది. అనంతరం శరీన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులచే మాస్ యోగా కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.లోకనాథ, ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ పాల్ కృపాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎస్ఎస్ఎం హుస్సేని, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

యోగాతో మనిషి దైనందిన జీవితంలో మార్పు వస్తుందని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా శాంతి, కేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ కార్యకర్తల సమావేశం

విశాలాంధ్ర - సి.బెళగల్.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. నేడు పార్టీ ఆదేశాల మేరకు మరియు కేడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశానుసారం సి.బెళగల్ మండల కేంద్రంలో స్థానిక బలిజ కమిటీ హాల్ నందు కార్యకర్తల సమావేశం నిర్వహించబడునని, బూత్ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ అధ్యక్షులు సర్పంచ్లు, ఎంపీటీసీలు మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు తప్పక పాల్గొనాలని అన్నారు.

ఓబీసీ సెల్ చైర్మన్లుగా హజరత్ వలి, ఖాదర్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ సొంటి నాగరాజు సూచన మేరకు జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డీవీ సాంబశివుడు, హజరత్ వలీ, ఖాదర్లను మండల ఓబీసీ సెల్ చైర్మన్లుగా నియమించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ ఎం.సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే.బాబురావు, జిల్లా చైర్మన్ సాంబశివుడు వారికి పార్టీ కండువాలు వేసి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో షర్మిలమ్మ నాయకత్వంలో, కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తామని రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా చూడడమే మా ఆశయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.కాశీం వలి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎస్సీ బజారన్న, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు ఎస్.ప్రమీల, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు డబ్బ్యా సత్యరాజు, షేక్ మాలిక్, అబ్దుల్ హై, డాక్టర్ వెంకప్పలు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: ప్రతిరోజు యోగా ఆసనాలు వేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం ఆయన ఖానా ఖజానా వద్ద స్ట్రీట్ యోగలో పాల్గొని ఆసనాలు చేశారు. స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మానవుడి ఆరోగ్యానికి సంబంధించి యోగ మన దేశ వారసత్వమని, ప్రజలు క్రమం తప్పకుండా ప్రతిరోజు ఆసనాలు వేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. గడిచిన నెల రోజులుగా యోగ మాసోత్సవంలో భాగంగా అనేక చైతన్యపరమైన కార్యక్రమాలను నిర్వహించామని, ప్రతి సచివాలయ పరిధిలో ఉచిత యోగ ఆసనాల శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్న రాముడు, మెప్మా పీడీ వెంకట నాగశివలీల, యోగభ్యాసకులు అవినాష్, లలిత కళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

యోగా నాలుగు రోజుల వర్క్షాపు ముగింపు



విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: యోగాంధ్ర - 2025 మాసోత్సవాల స్ఫూర్తితో రాయలసీమ యూనివర్సిటీలో నాలుగు రోజుల వర్క్ షాప్ విజయవంతవంతంగా నిర్వహించడంపట్ల వైస్చాన్సలర్ ఆచార్య వి.వెంకట బసవరావు హర్షం వ్యక్తంచేశారు. యూనివర్సిటీ సెంట్రల్ లైబరీభవనంలోని కాన్ఫరెన్సుహాలులో నిర్వహించిన వర్క్షాప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాయలసీమ యూనివర్సిటీతోపాటు నంద్యాలకు చెందిన రాపర్తి రామా అకాడమీ ఆఫ్ యోగిక్ సైన్సెస్ సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు.ఆచార్య ఎన్టీకే నాయక్, వర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య సీవీ క్రిష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అప్సా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ భాష అన్నారు. ఈనెల 21వ తేదీ శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశ్వశాంతి హై స్కూల్లో కరస్పాండెంట్ సి. శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ యోగాంధ్ర అక్షర క్రమంలో కూర్చుని యోగాంధ్రగా స్ఫూర్తిగా అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి, అమీర్ భాష మాట్లాడుతూ ఈనెల 21న విశాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో దేశ ప్రధాని మోడీ యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విక్రమ్, సరళ, సుహాసిని, సుభాన్, షేక్షావలి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టాలమ్మ దేవస్థానానికి వెండి నాగపడిగ విరాళం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం పుట్టాలమ్మ దేవస్థానానికి అరుదైన విలువైన విరాళం అందింది. అమెరికాలో నివాసం ఉంటున్న రుద్రవరంకు చెందిన చోళవేటి లక్ష్మీనారాయణ కుమారుడు సురేష్ అనే భక్తుడు 520 గ్రాముల వెండి నాగ పడిగను దేవస్థానానికి విరాళంగా అందజేశారు. ఈ విరాళం దేవస్థానం అభివృద్ధికి, ఆలయ ఆభరణాల సంపదకు మరింత వన్నె తెస్తుంది. భక్తుడు సురేష్ తరపున వారి కుటుంబ సభ్యులు శుక్రవారం దేవస్థానంలో ఈ వెండి నాగ పడిగను ఆలయ అధికారులకు, అర్చకులకు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సురేష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, పుట్టాలమ్మ అమ్మవారి పట్ల తమకున్న అచంచలమైన భక్తిశ్రద్ధల వల్లే ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. అమెరికాలో ఉన్న మాతృభూమిపై మమకారం తమ గ్రామ దేవతపై సురేష్ చూపిస్తున్న మమకారం, భక్తి ప్రశంసనీయం అని ఆలయ కమిటీ సభ్యులు కొనియాడారు. ఇలాంటి విరాళాలు ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని, భక్తులు మరింతగా తమవంతు సహాయాన్ని అందించాలని వారు కోరారు.

రెవెన్యూ శాఖ అత్యంత కీలకం : తహసీల్దార్

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైందని, ప్రతి రెవెన్యూ ఉద్యోగి బాధ్యతతో విధులు నిర్వహించినప్పుడే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని మండల తహసీల్దార్ రామేశ్వర రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బర్త్ డే కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమాజంలో ఏ సంక్షోభం ఎదురైనా తొలుత రెవెన్యూశాఖ స్పందించి సమస్యను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కేడీసీసీ మాజీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర మాట్లాడుతూ భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని గుర్తు చేశారు. అనంతరం రెవెన్యూ సర్వీసులలో ఉత్తమ సేవలందించిన రిటైర్డ్ ఆర్ఐ బాబా ఫక్రుద్దీన్, రిటైర్డ్ ఏవో మాణిక్య రెడ్డిలను శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తంగర డోన ఎంపీటీసీ నరసప్ప, కారుమంచి టిడిపి నాయకులు వెంకటేష్, ములగుందం మాజీ సర్పంచ్ మల్లికారున రెడ్డి, రాజగోపాల్, ఆర్ఐ రంగస్వామి, జూనియర్ అసిస్టెంట్ నభి రసూల్, వీఆర్వోలు అల్లా ప్రకాష్, రజిని, మాబు, గోవిందరాజులు, ఎర్రిస్వామి, రామాంజనేయులు, పులి శేఖర్, ఈరన్న, బలరాం, రాజేశ్వరి, వివిధ గ్రామాల రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - హొళగుంద: ఉద్యోగులు ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజా మండలను పొందాలని ఆలు తాలూకా మాదాసి కురువ సంఘం కార్యదర్శి పెద్దహేట మల్లయ్య అన్నారు. చిన్న హ్యటలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ బీరప్ప మృతి చెందారని, కారుణ్య నియామకం ద్వారా జడ్పీ చైర్మన్, సీఈవో, ఆలూరు నియోజక వర్గం టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ ఆదేశాలతో ఉపాధ్యా యుడు కుమారుడు కె.బసవరాజ్ శుక్రవారం జూనియర్ అసిస్టెంట్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కె.బసవ రాజుకు కురువ సంఘం నాయ కులు పెద్ద హేట మల్లయ్య, ఎస్కే గిరి, వీఆర్ఏ మౌలాలి, ఎరుకల హక్కుల సంఘం నాయకులు గాది లింగ పూలమాలలు వేసి సన్మానించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఫిర్యాదు

విశాలాంధ్ర - కోడుమూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం నిర్వాహణపై స్కూల్ కమిటీ చైర్మన్ సాయె శ్రీనివాసులు త్రిసభ్య కమిటీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పత్రిక విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినీలకు మధ్యాహ్నం భోజనం సరిగా చేయడం లేదన్నారు. నాణ్యమైన సరుకులు వాడకుండా, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణలో సమయ పాలన పాటించడం లేదని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం నిర్వాహకులపై ఫిర్యాదు చేస్తూ ఎంపీడీవో ఏసీ రాముడు, తహసీల్దార్ నాగరాజు, ఎంఈఓ-2 తైమూర్ భాషల తోపాటు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా దేవిలకు వినతి పత్రాలు అందజేశారు.

తల్లికి వందనానికి శాపంగా మారిన రీ సర్వే

విశాలాంధ్ర - వెలుగోడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం లబ్ధిదారుల ఎంపికలో గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వే శాపంగా మారిందని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్ ఆరోపించారు. జాయింట్ ఎల్పీఎంలను రద్దు చేయాలని కోరుతూ వెలుగోడు తాసిల్దార్ కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించి తాసిల్దార్ శ్రీనివాసులు గౌడ్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో నిర్వహించిన రీసర్వే కారణంగా చాలామందికి జాయింట్ ఎల్పీఎంలు పడ్డాయని, జాయింట్ ఎల్పీఎం అనగా రైతుకు తన గ్రామంలో రెండు ఎకరాల భూమి ఉంటే మరొకరి భూమి కూడా ఆ రెండు ఎకరాలకు జాయింట్గా చేరి ఒక పది ఎకరాలు పైన చూపిస్తుందని అన్నారు. దీని ఫలితంగా నిజమైన లబ్ధిదారులకు అందవలసిన తల్లికి వందనం పథకం మెట్ట పొలం 10 ఎకరాల కంటే ఎక్కువ ఉందని, మగాణి పొలం అయితే 5ఎకరాల కంటే ఎక్కువ ఉందని నమోదు కావడంతో వారు ఈ పథకానికి అనర్హులుగా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం ఎన్నికల హామీలో జాయింట్ ఎల్పిఎం సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు టిడిపి ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారుల స్పందించి ప్రధానంగా గుంతకందాల గ్రామానికి సర్వేర్లు నియమించి జిల్లా వ్యాప్తంగా ఉన్న జాయింట్ ఎల్పిఎంలో సమస్యను పరిష్కరించాలని అనర్హులుగా ఉన్న లబ్ధిదారులను అర్హులుగా చేర్చే విధంగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పెద్ద రాములు, శివలింగం, లక్ష్మీదేవి, లతా రామకృష్ణ, రామకృష్ణ, శ్రీకాంత్, పెదబాబు రాజా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ క్రీడా అభివృద్ధి కి చేయూతనిద్దాం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవం ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నగరంలోని విట్టల్ నగర్లో ఉన్న గుడ్ షెఫర్డ్ క్రీడా మైదానంలో నిర్వహించారు. అంతర్ పాఠశాలల షూటింగ్ బాల్ పోటీలకు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుడు జి.సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం క్రీడాకారుల ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నప్పటి నుంచి క్రీడల సాధన చేయడం అలవాటు చేసుకోవాలని, వ్యాయామం తప్పనిసరిగా మన జీవితంలో చర్య కావాలని తెలిపారు. అత్యుత్తమ క్రీడా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు నేరుగా ఉద్యోగాలు కల్పించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, అథ్లెటిక్ అసోసియేషన్ ప్రతినిధి హర్షవర్దన్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాల్, గుడ్ షెఫర్డ్ విద్యాసంస్థల అధినేత మిన్నెల, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల జిల్లా అధ్యక్షుడు చిన్న సుంకన్న, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు సుభాన్ బాష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: మండలంలో వైసీపీ బలోపేతానికి కృషి చేస్తానని మండల యూత్ కన్వీనర్ తాపల కొత్తూరు వెంకటేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లాపార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, కృష్ణగిరి మండల ఎంపీపీ వెంకటరామిరెడ్డిని కలిసి వైసీపీ అనుబంధ సంఘంలో మండల కమిటీలో స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాటిని విడవకుండాగా ప్రతి కార్యక్రమానికి హాజరై చేసిన సేవలను గుర్తించి నామీద నమ్మకంతో వైసీపీ మండల యూత్ కన్వీనర్గా కమిటీలో నియమించినందుకు పార్టీకి ఎల్లవేళ సేవ చేస్తానని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా సమస్య వస్తే కమిటీ సభ్యులకు పార్టీ తోడుగా ఉంటుందని ఆమె తెలిపారు. రానున్న ఎన్నికల కొరకు వైసీపీని బలోపేతం చేయాలని కోరారు.

యోగా దినోత్సవంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు ఆధ్వర్యంలో శుక్రవారం శాంతినికేతన్ స్కూల్ ఆవరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి.రామ కృష్ణారెడ్డి, శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, యోగా కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం యోగ అని, అదే విధంగా యోగ అనేది వయసుకు సంబంధం లేదనీ, యోగ అనేది ప్రతి ఒక్క మనిషికి ఆరోగ్యాన్నిస్తోందని అభిరుచి మధు అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తూము శివారెడ్డి, టౌన్ పట్టణ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రమణ, ఎర్రమల బాలముని, చింత నాగేశ్వరరావు, గుర్రాల చిన్నయ్య తదితరులు ఈ యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

తహసీల్దార్ను సన్మానించిన ఎదుర్ల

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల తహసీల్దార్ విజయశ్రీని మండల పౌర సరఫరాల శాఖ చౌక దుకాణం డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎదుర్ల నాగేశ్వరరావు సూరి ఘనంగా సన్మానం చేశారు. రెవెన్యూ డే సందర్భంగా స్థానిక రెవెన్యూ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎదుర్ల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, ఉపముఖ్యమంత్రి వర్యులు జూన్ 20వ తేదీన రెవెన్యూడేగా జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేసిన సందర్భంగా శిరివెళ్ల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయశ్రీ అధ్యక్షతన రెవెన్యూ దేను కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల శిరివెళ్ల పరిధిలోని నీటి సంఘం చైర్మన్ కమతం లక్ష్మీరెడ్డి, టిడిపి యూత్ లీడర్ ఎదుర్ల నాగ సురేష్ కుమార్, డి.సుబ్బరాయుడు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

30 ఏళ్ల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

విశాలాంధ్ర - చాగలమర్రి : 30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటాలు చేయడం వల్లనే ఎస్సి వర్గీకరణ సాధ్యమైందని ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు అన్నారు. చాగలమర్రి పట్టణంలోని పాత ఎస్సీ కాలనీలో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ మాదిగలో విద్య, ఉద్యోగం, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో సమానత్వం కోసం 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి ఎందరో అమర వీరుల త్యాగాల ఫలితమే ఎస్సి వర్గీకరణ అన్నారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటతత్వం,నీతి, నిజాయితీ, దృఢ సంకల్పం, ప్రలోభాలకు లొంగక పోవడమే ఉద్యమం 30 ఏళ్ళపాటు ఏకతాటిపై కొనసాగిందన్నారు. వర్గీకరణ ఫలాలు పొందాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యావంతులను చేయాల న్నారు. ప్రతి గ్రామంలో జూలై 5నాటికి ఎంఆర్పిఎస్, ఎంఎస్పి కమిటీలను పూర్తి చేస్తామన్నారు. జూలై 7న ప్రతి గ్రామంలో ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ లాగా జరపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల ఇన్చార్జ్ మారిమాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు,నాయకులు రామాంజ నేయులు, ఉసేన్, సంజీవరాయుడు, సత్యనారాయణ, రవి, ఓబులేసు, రాజేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ యోగా దినోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఈనెల 21న ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశాఖపట్నంలో సాగర తీరాన జరగనున్న కార్యక్రమానికి తన వంతుగా పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రాకారుడు విజయ్ ఒక చిత్రంను చిత్రించారు. భరతమాత సైతం తన అనుంగు పుత్రులైన భారత ప్రధాని మోదీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లకు మద్దతుగా యోగ ముద్రలో ఉన్నట్టుగా తన ఊహలకు పదును పెడుతూ ఒక చిత్రం చిత్రించారు. యోగా అనునది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాకుండా సమతుల్యత, సామరస్యం, సమగ్ర శ్రేయస్సును ప్రోత్సహించే జీవనశైలని విజయ్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.